RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల
## అదృశ్యం కేసులు

చిన్నారుల అంతర్ధానంపై సుప్రీంకోర్టు ఆందోళన

కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి

అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం




2లో..



3లో..

## 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా'

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :248 ఆదివారం 24 మే 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in



తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు

మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పన పరిహారం

పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటీ సమీక్ష

# నిప్పుల కొలిమి

## తెలుగు రాష్ట్రాల్లో మండుటెండలు
## కొత్తగూడెంలో అత్యధికంగా 47 డిగ్రీలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 46.3 డిగ్రీలు నమోదైంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో.. కృష్ణా జిల్లా కానుమోలులో అత్యధికంగా 45.8 డిగ్రీలు నమోదైంది. 13 జిల్లాలోని 95 మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయి. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో శనివారం 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.



2లో..

## హరీష్ రావువి
## పగటి కలలు

అధికారంలోకి రావడం కల్ల

ఫ్యూచటర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన

అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్

మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



2లో..

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి
## ఎదగాలి

దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు

ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు

19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2లో..

## వందకోట్ల అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన

యాదగిరిగుట్టలో సిఎం పర్యటన

రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ



2లో..

## గోదావరి పుష్కరాలకు
# వేయికోట్లు

జూనియర్ కాలేజీల్లో మహద్యాహ్న భోజనం

గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం

కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు

తెలంగాణ కేబినేట్కీలక నిర్ణయం

పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది.



2లో..

భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో
## సహకారం
అమెరికాకు భారత్ కీలక భాగస్వామి





## రెండోవిడతలో రెండున్నర లక్షల
# ఇందిరమ్మ ఇళ్లు

ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పన మంజూరు

పాత ఇందిరమ్మ ఇల్ల పూర్తికి నిధులు కేటాయింపు

జూన్ 1న కొరారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం

కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి

తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ హెకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణను 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం.

హైదరాబాద్: రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్‌లు మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొరారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు.

## తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

యాప్ రూపొందించినట్లు సజ్జన్నార్ వెల్లడి





హైదరాబాద్: దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు. దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పిడిఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందన్నారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని తెలిపారు. భాష న్యాయానికి అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో ఎఐను వినియోగిస్తున్నట్లు వివరించారు. తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్‌స్టేషన్లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లాక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్టు చెప్పారు.



2లో..

## వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల వాయింపు

## 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా'



హైదరాబాద్: ఈ నెల 25 నుంచి 'రైతు గోస– భాజపా భరోసా' పేరిట పోరుబాట నిర్వహించేందుకు భాజపా సిద్ధమవుతోంది. తొలిరోజు తాండూరులో.. రెండో రోజు గజ్వేల్, భువనగిరి, వరంగల్‌లో.. మూడో రోజు భూపాలపల్లి, కాటారం, మంథని, పెద్దపల్లిలో పోరుబాట నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలపనున్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో పోరుబాట కొనసాగనుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ ఇందులో పాల్గొననున్నారు.

## భూదాన్ బాధితులకు ఎంపీ ఈటల రాజేందర్ భరోసా.

**కూకట్ పల్లి, మే 23(మన సాక్షి ):**



కూకట్‌పల్లి ఏవిబిపురం లోని భూదాన్ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బాధిత కుటుంబాలు చేపట్టిన ధర్నాకు ఎంపీ ఈటల రాజేందర్ మద్దతు తెలుపుతూ భరోసా ఇచ్చారు. ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమంలో భాగంగా నిలువ నీడలేని నిరుపేదలకు ఒక్కో కుటుంబానికి 60 చదరపు గజాల చొప్పున సుమారు 850 కుటుంబాలకు స్థలాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. దశాబ్దాలుగా చిన్న చిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న పేదలకు ప్రభుత్వం ఇబ్బందులు కలిగించకుండా, వారికి పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి భూదాన్ బోర్డు భూమికి, ఐడిపిఎల్ పరిశ్రమకు సంబంధించి ఉన్న స్థల వివాదాన్ని పరిశ్రమల మంత్రి కుమార స్వామితో మాట్లాడి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి పేద ప్రజల స్థలం విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా సంపూర్ణ సమాచారం తీసుకుని అర్హులైన పట్టాదారులకు స్థలాలు అందేలా చూస్తానని చెప్పారు. ఇప్పటికే ఇక్కడి పట్టాదారులు కోర్ట్ల చుట్టు తిరిగి, అలసిపోయి నానా అవస్థలు పడుతున్న బీద ప్రజల ఇబ్బందులను సాధ్యమైన తొందర్లో పరిష్కార మార్గం చూపుతానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. భూదాన్ భూముల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ మహేందర్, రాష్ట్ర నాయకులు ఎంజాల పద్మయ్య, జి శ్రీకర రావు, భూదాన్ బోర్డు కు చెందిన పలువురు పట్టాదారులు తదితరులు పాల్గొన్నారు.

## అందోలు చెరువు వద్ద రివీట్‌మెంట్, దోభీఘాట్ నిర్మాణం
### ఇరిగేషన్ అధికారులకు మంత్రి దామోదర ఆదేశాలు

**అందోలు, మే 23, (మన సాక్షి):**



అందోలు పెద్ద చెరువు ఎడమవైపున జోగిపేట పట్టణ ప్రజలకు ఉపయోగకరమయ్యేలా మరో ధోబీఘాట్ నిర్మాణం, చెరువు కట్ట రివీట్‌మెంట్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ ఆదేశించడంతో శనివారం జోగిపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఎస్.కృష్ణారెడ్డి, చిట్టిబాబు, ఇరిగేషన్ ఏఈ మజహర్ అలీ, మంత్రి వ్యక్తిగత పీఏ హన్మాండ్లుతో కలిసి పరిశీలించారు. గతంలో మున్సిపల్ పరిధిలోని అందోలు వైపు ఘాట్ నిర్మాణం జరిగిందని, జోగిపేట ప్రాంత మహిళలు బతుకమ్మలు వదులు కునేందుకు ఘాట్ లేకపోవడంతో ఇబ్బందిగా ఉండడాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఇది వరకే అందోలు పెద్ద చెరువు కట్టపై సీసీ రోడ్డు, బట్టర్ ఫ్లై లైట్లు, హరిత హోటల్ వంటివి ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంత్రి దామోదర్ మంజూరు చేయించారని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు తెలిపారు. ప్రస్తుతం కట్టపై సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయన్నారు. సుందరీకరణ పనులు పూర్తయితే అందోలు చెరువు కట్ట రూపురేఖలు మారుతాయన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్‌లు వారి వెంట ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**అందోలు, మే 23, మనసాక్షి:**



విద్యూత్ షాక్‌తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన అందోల్ మండల పరిధిలోని రాంసాన్‌పల్లి గ్రామ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద శనివారం జరిగింది. టేక్మాల్ మండల పరిదిలోని కుసంగి గ్రామానికి చెందిన నాగమొల్ల శ్రీశైలం అనే రైతుకు చెందిన ఓ ఎద్దు శనివారం ఉదయం 10 గంటల సమయంలో తప్పిపోయి రాంసాన్‌పల్లి వైపు వచ్చింది. దీంతో వెంటనే బాధిత రైతు తన తప్పిపోయిన ఎద్దు కోసం వెతుకుతుండగా రాంసాన్‌పల్లి గ్రామ శివారులో కంచెలేకుండా ఏర్పాటుచేసిన ట్రాన్సుఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి పడి ఉండడాన్ని గుర్తించారు. దీంతో బాధిత రైతు చనిపోయిన తన ఎద్దును చూసి బోరున విలపించాడు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసాడు. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరారు. కంచెలేకుండా కనీసం మోకాలి ఎత్తులో కూడా లేని ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, దీంతో అటువైపుగా పంట పొలాలకు వెళ్లే రైతులకు ప్రమాదం పొంచి ఉందని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఏర్పాటు



**శేరిలింగంపల్లి 23మే మన సాక్షి**

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ అరికట్టవచ్చునని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కాలనీ లో రూ. 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 102 సీసీ కెమెరాల ను సైబరాబాద్ సీపీ డా.రమేష్ రెడ్డి, డీసీపీ రితీరాజ్ , అడిషనల్ డీసీపీ సుదర్శన్,ఏసీపీ రవి కిరణ్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సిఐ శివ ప్రసాద్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సీసీటీవీ కెమెరా ఫుటేజ్ సహాయంతో కేసులను సులభంగా గుర్తించవచ్చు, ఇది చట్టాన్ని ఉల్లంఘించేవారికి నిరోధకంగా కూడా పనిచేస్తుంది," అని అన్నారు.నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు.సంఘటన జరిగిన వెంటనే సాక్ష్యాలను తెలుసుకోవచున్నారు. ప్రతికాలనీ, అపార్ట్మెంట్లలో తప్పకుండా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ మే 23 మన సాక్షి :**



వెల్దండ మండలం ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ తండాకు చెందిన రాత్లావత్.కామ్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. శనివారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేల రూపాయలు మృతుని భార్యకు అందజేశారు.

## ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం

**కరీంనగర్ మే 23, మనసాక్షి :**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివసిస్తూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా నివసిస్తున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు, నివాస చిరునామాలు, ఉపాధి వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.

## ఆలయాభివృద్ధికి రూ 1.50 లక్షల విరాళం



**పటాన్చెరు, మే 23/(మన సాక్షి) :**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శనివారం రూ.1.50 లక్షల విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులను నగదును అందజేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా సమాజ ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రగతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురభి కుమార్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు వినోద్ గౌడ్, రమేష్అప్ప, సుదర్శన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శిక్షణ పొంది నైపుణ్యం సాధించాలి.

**నారాయణపేట టౌన్, మే 23 మనసాక్షి :-**



సమ్మర్ క్రికెట్ క్యాంపు ను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం సాధించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ గౌడ్ అన్నారు.నారాయణపేట లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఈ శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకునే క్రీడా నాపుణ్యాన్ని మెరుగు పరుచుకుని జాతీయ స్థాయిలోరాణించాలని కోరారు. క్రీడాకారులకు స్నాక్స్ అందించారు.ఈ కార్య క్రమంలో సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ రమణ , కోచ్ అజయ్, ప్రవీణ్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

ఎస్సి ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శేఖర్

**కరీంనగర్ మే 23, మనసాక్షి :**



మైనర్ బాలిక కోసం బండి భగీరథ్ పైన పోరాటం చేస్తున్న డాక్టర్ ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని ఎస్సి ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శేఖర్ అన్నారు. శనివారం కరీంనగర్ జ్యోతినగర్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బీసీ నాయకుడు ఉరుమళ్ల విశ్వం తో కలసి మీడియాతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా దేశ వ్యాపంగా మైనర్ బాలిక పై బండి బగీరథ్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవలని మైనర్ బాలికకు న్యాయం చేయలేని డాక్టర్ ప్రవీణ్ కుమార్ బాదితురాలు పక్షనా పోరాటం చేస్తుంటే కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో ఆయనపై వ్యక్తిగత ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. బండి భగిరథ్ 9రోజులు ఎక్కడ వున్నాడు, అతనిని దాచిపెట్టింది ఎవరు..? అలాగే అతని మొబైల్ ఫోన్ దాచి పెట్టింది ఎవరు, అతనికి షెల్టార్ ఇచ్చి ఫుడ్ పెట్టింది ఎవరని ప్రశ్నిస్తే తమ నాయకుడి మీద అబండాలు వేయటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మైనర్ బాలికకు అన్యాయం జరిగితే మాట్లాడని నోర్లు ఇవాళ నిజాన్ని నిర్భాయాంగ చెప్తున్నా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై సోషల్ మీడియాలో తప్పుగా ట్రోల్స్ చేయడం సిగ్గుచేటన్నారు. తమ నాయకుడిని ట్రోల్స్ చేస్తే సహించేది లేదని, అవసరమైతే భౌతిక దాడులకు దిగడానికి కూడా వెనుకడేది లేదని హెచ్చరించారు. ఇప్పటి వరకు చట్టప్రకారం మాట్లాడుతున్నామని, తమ సహనన్ని పరీక్షిస్తే హద్దులు దాటిల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఉరుమళ్ల విశ్వం, రమేష్ రెడ్డి, అబ్దుల్ ఖాదిర్, బదుగు నవీన్, ముదుపు కృష్ణమా చారి, నరేశీదర్, వెంకటస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

**కూకట్‌పల్లి,మే22(మన సాక్షి ):**




ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీ రోడ్ నెంబర్--2లో గత మూడు రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రోడ్డంతా మురుగు నీటితో నిండిపోవడంతో కాలనీవాసులు దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలుమార్లు సంబంధిత అధికారులకు బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్షా



**శేరిలింగంపల్లి 23 మే మన సాక్షి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై మియాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మహిళల సాధికారత కోసం ఎల్లమ్మబండలో మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు.అలాగే ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఫ్లైఓవర్లు, రోడ్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



గరిడేపల్లి మే 24 మనసాక్షి

మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన మ చిన్ననాటి స్నేహితుడు షేక్ హుస్సేన్ కొద్ది రోజుల క్రితం మనోవేదనకు గురై  ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కుటుంబానికి అండగా ఉండవలసిన మిత్రుడు మరణించడంతో, ఈ విషాద ఘటనతో ఆయన కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మా టెన్త్ బ్యాచ్ మిత్రులు కలిసి 30,000 ఆర్థిక సాయం అందజేశారు.
ఈ సందర్భంగా చామకూరి అంజయ్య మాట్లాడుతూ,మిత్రుడి కుటుంబానికి ఎల్లవేళలా ఎప్పుడూ ఈ మిత్రబృందం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు,కుటుంబానికి సాయ సాకారాలు ఉంటాయని... మేమంతా మీ కుటుంబానికి అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చామకూరి అంజయ్య, నందిపాటి శ్రీను, పంగ నాగయ్య, మంగ సైదులు, కానుగగురుస్వామి, బత్తిని విజయ్, బండి నాగయ్య, మద్దిమడుగు అరవింద్, రణపంగు వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కౌమార బాలికలకు వైద్య పరీక్షలు




మిర్యాలగూడ, మే 23, మన సాక్షి :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా శనివారం బంగారుగడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం  నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కౌమారా బాలికల హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్ కి ముఖ్య అతిధులు గా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా, యూపీహెచ్సి డాక్టర్స్  జానకి రాములు, సాయికాంత్, మెప్మా సి ఓ వెంకటేశ్వర్లు,  సిబ్బంది సోములమ్మ, సుజాల, దేవి, నాగమ్మ, రజిత, జ్యోతి లు పాల్గొన్నారు. ఈ క్యాంప్ లో కౌమార బాలికలకు వైద్య పరీక్షలు, రక్తహినత పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.

# పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్త పరిస్థితులు

టెహ్రాన్: పశ్చిమాసియాలో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఓవైపు చర్చలు కొనసాగుతుండగానే.. ఇరాన్‌పై మరోసారి దాడికి దిగేందుకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వార్తలు వెలువడ్డాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. దేశంలోని పశ్చిమ ప్రాంతం వైపున్న గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ పౌర విమానయాన సంస్థ విమానయాన సిబ్బందికి నోటమ్ జారీ చేసింది. ఈనెల 25 వరకు అన్ని విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ నోటమ్ జారీ చేసే సమయంలో ఖతార్ ప్రభుత్వానికి చెందిన ఓ వీఐపీ విమానం ఇరాన్ గగనతలాన్ని దాటింది. ఆ విమానం శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం టెహ్రాన్‌కు వచ్చిన ఖతార్ ప్రతినిధి బృందానికి చెందినదిగా తెలుస్తోంది. ఇక, అమెరికా– ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందానికి సంబంధించిన చాలా అంశాల్లో ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో ఏ క్షణమైనా ఒప్పంద ప్రకటన వెలువడే అవకాశముంది. అదే సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు చివరి నిమిషంలో విఫలమైతే.. టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఇరాన్ కూడా తన గగనతలాన్ని మూసివేయడంతో.. పశ్చిమాసియాలో ఏ క్షణాన ఏం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా మరోసారి దాడులకు సిద్ధం అవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఇలా అప్రమత్తమైంది. ఈ పరిణామంతో గల్ఫ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. యూఎస్ మరోసారి యుద్ధాన్ని ప్రారంభించిన పక్షంలో దీటుగా ఎదుర్కొనేందుకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, ఇతర సాయుధ దళాలు సిద్ధమవుతున్నట్టు ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ ఒక కథనాన్ని ప్రచురించింది. అమెరికా ఆస్తులకు నష్టం కలిగేలా, ప్రయోజనాలు దెబ్బతినేలా దాడులకు ప్రణాళికలను ఇరాన్ మిలిటరీ సిద్ధం చేసినట్టు సమాచారం.  ఈ వారాంతాన్ని న్యూజెర్సీలో గడపాల్సిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో తన ప్లాన్స్‌ను అకస్మాత్తుగా రద్దు చేసుకుని రాజధాని వాషింగ్టన్‌కు తిరిగొచ్చారు. దీంతో, పశ్చిమాసియాలో మళ్లీ ఘర్షణలు మొదలవుతాయన్న వార్తలు మీడియాలో వెలువడ్డాయి. ఈ వారాంతంలో మెమోరియల్ డే వేడుకల్లో పాల్గొనాల్సిన అమెరికా నిఘా సంస్థల సీనియర్ అధికారులు కూడా తమ ప్రణాళికలను రద్దు చేసుకుని వాషింగ్టన్‌కు తిరిగొచ్చేశారు. రాబోయే 24 గంటల్లో దౌత్యపరమైన పురోగతి లేని పక్షంలో దాడులు మొదలుపెట్టేందుకు ట్రంప్ కూడా సుముఖంగానే ఉన్నట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పరిస్థితులు అంతకంతకూ ఉద్రిక్తంగా మారుతున్నా తెరవెనుక దౌత్యమార్గాల్లో ప్రయత్నాలు ముమ్మర స్థాయిలో జరుగుతున్నట్టు కూడా తెలుస్తోంది. చర్చల్లో కొంత పురోగతి కనిపించిందని విశ్వసనీయ వర్గాలు చెప్పినట్టు తస్నిమ్ వార్తా సంస్థ పేర్కొంది.

# బెంగుళూరులో కాక్రోచ్ జనతా పార్టీ

బెంగళూరు  సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన 'బొద్దింకల జనతా పార్టీ' పేరుతో మే 24న బెంగళూరులో మానవహారం నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'బొద్దింకల జనతా పార్టీ కర్ణాటక' పేరుతో విడుదలైన పోస్టర్‌లో టౌన్ హాల్ సమీపంలో శాంతియుత మానవహారం చేపడతామని పేర్కొన్నారు. 'బొద్దింకల శక్తి ఆన్‌లైన్‌లోనే కాదు, వీధుల్లో కూడా ఉంది' అని పోస్టర్‌లో పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని బెంగళూరు పోలీసులు స్పష్టం చేశారు. మానవహారం నిర్వహించేందుకు ఏ వ్యక్తి, సంస్థ లేదా రాజకీయ పార్టీ నుంచి ఇప్పటివరకు దరఖాస్తు రాలేదని తెలిపారు. టౌన్ హాల్ పరిసరాల్లో అనుమతి లేకుండా గుమికూడవద్దని, సోషల్ మీడియాలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సందేశాలను షేర్ చేయవద్దని హెచ్చరించారు. నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోలుస్తూ ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా స్పందిస్తూ 'బొద్దింకల జనతా పార్టీ' పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభమైంది. ఈ పేరుతో ప్రారంభమైన ఎక్స్ ఖాతా కొద్ది రోజుల్లోనే వైరల్‌గా మారింది. అనంతరం ఆ ఖాతా నిలిపివేయబడినప్పటికీ, ఇన్‌స్టాగ్రామ్‌లో సీజేపీకి భారీ స్థాయిలో ఆదరణ లభించింది. కొద్ది రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా 1.85 కోట్ల ఫాలోవర్లను సంపాదించి, ప్రధాన రాజకీయ పార్టీల అధికారిక పేజీలను అధిగమించింది. పుణెకు చెందిన అభిజీత్ దీప్కే అనే యువకుడు ఈ ఖాతాను ప్రారంభించారు. ఖాతా నిలిపివేసిన తరువాత తనకు ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని ఆయన తెలిపారు.

# రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

**ఐకేపీ సెంటర్ల తనిఖీలో ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**

మిర్యాలగూడ, మే 23, మన సాక్షి :



మిర్యాలగూడ నియోజకవర్గ మాడ్గులపల్లి మండలం లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.



ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఎవరైనా సరే, 'కటింగ్' (తరుగు) పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు.
నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ రమణారెడ్డి, ఐకేపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లతో కొందరికే లబ్ది !

స్వాతంత్ర్యం లభించి 80ఏళ్లకు చేరువలో ఉన్నాం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ప్రజలు త్యాగాలు చేస్తుంటే కొందరు ఫలితాలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అనుభవిస్తున్న లగ్జరీ జీవితం అంతా ఇంతా కాదు. ఒక్కసారి ఎమ్మెల్యే, ఎంపి అయితే చాలు..జీవితాంతం సుఖంగా బతికేయవచ్చన పరిస్థితి ఏర్పడింది. పేరుకే ప్రజాస్వామ్యం కానీ.. అదృష్టమంతా  ప్రజాప్రతినిధులదే. అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను ఓట్లేసే పురుగుల్లా చూస్తున్నారు. కొన్ని తాయిలాలు ప్రకటించి, మొత్తం అధికారం, ఆర్థిక స్వేచ్ఛ వారు అనుభవిస్తున్నారు. అందుకే ప్రజల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆగ్రహం అప్పుడప్పుడు కట్టలు తెంచుకుంటోంది. ఒక్కోసారి చిన్న సమస్యగా ఉన్న వ్యవహారం పెద్ద ఎత్తున ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ప్రజల్లో ఏమూలో దాగివున్న ఆగ్రహం ఇలా బయటకు వస్తోంది. వివిధ రూపాల్లో ఉన్న వ్యతిరేకత ఒక్కటైతే రాజకీయ పార్టీల నేతలు తట్టుకోవడం కష్టం. అనేక దేశాల్లో ఇలాగే ప్రజాగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి చూశాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, వెనిజులా తదితర దేశాల్లో ప్రజల ఆగ్రం ఎలా పరిణమించిందో చూశాం. అందువల్ల పాలకులు ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. వాటిని ఆచరణలో పెట్టాలి. నిరంతరం సమస్యలతో పోరాడుతున్న ప్రజలను  పట్టించుకోవాలి. తమ సుఖం కాదు..ప్రజల సంక్షేమం ముఖ్యమని గమనించాలి. ధాన్యం కొనుగోలల్లు కావచ్చు, ఫీజుల మోత కావచ్చు...నిరుద్యోగం కావచ్చు...ఇలా అనేక సమస్యలపై ప్రజల్లో ఆందోళనలు గూడుకట్టుకుని ఉన్నాయి. అంఉదకే  తరతరాలుగా అధికారంలో తామే ఉండాలన్న కుటిల రాజకీయాలు మానాలి. ఇకపోతే తాజాగా సుప్రీం ధర్మాసనం రిజర్వేషన్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. దీనిపై చర్చ జరగాలి. చట్టసభల్లో ఇలాంటి వాటిపై చర్చించాలి. కొందరే రిజర్వేషన్ల  ఫలాలు అనుభవించడంపై  సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. క్రిమిలేయర్ ఉండాలని ఆయన ఆనాడు అభిప్రాయ పడ్డారు. కొందరు రిజర్వేషన్లు అనుభవించాక, తమ కుటుంబంలోని వారంతా అదే రిజర్వేషన్ల మెట్లెక్కాలని చూస్తున్నారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.  ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎందుకంటే ఇలా ర ఇజర్వేషన్లు పొందిన వారు రాజకీయంగా వారే స్థిరపడిపోతున్నారు. ఉన్నత శ్రేణి ఉద్యోగలు సాధించిన ఐఎఎస్, ఐపిఎస్‌లు కూడా తమ పిల్లకు రిజర్వేషన్లు పొందుతున్నారు. దీనినే సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. ఇది  చర్చించాలి. లేకుంటే ప్రజల్లో ఇలాంటి వ్యత్యాసాలపైనా వ్యతిరేకత వస్తుంది. ఎక్కడో ఒకచోట దీనికి చెక్ పెట్టాలి. రిజర్వేషన్లు ఎల్లకాలం కాదన్న నిజం బయటకు రావాలి. అవసరమైతే చట్టం చేయాలి.  వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం రిజర్వేషన్ కోటాను ఆశించడం సరికాదన్నారు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. రాజకీయంగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్న వారు తమ కుటుంబాలకు కూడా రిజర్వేషన్ కోటాలో లబ్ది  పొందుతున్నారు. ఒకే కుటుంబం నుంచి రిజర్వేషన్ల కోటాలో ఎన్నికై ఎమ్మెల్యేలు, ఎంపిలు అయి మంత్రి పదవులు అనుభవిస్తున్నారు. ఇలాంటి వారివల్ల పక్కన ఉన్నవారు ఎన్నటికీ రిజర్వేషన్లు పొందలేక పోతున్నారు. దీనిపై దేశవ్యాప్తం చర్చ జరగాలి. కాక్రోచ్ జనతాపార్టీ కూడా చర్చించాలి. వెనకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలకు చెందిన పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అలాంటి వారు కూడా రిజర్వేషన్లు కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి తల్లిదండ్రులిద్దరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అయినందున క్రీమీలేయర్ కిందకు వస్తారని.. రిజర్వేషన్ వర్తించదంటూ ఆ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది.

# కుమారుడు ట్రంప్ జూనియర్ వివాహం

**ప్రస్తుత పరిస్థితుల్లో హాజరు కాలేనన్న ట్రంప్**

వాషింగ్టన్: ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తన పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి తాను హాజరుకాక పోవచ్చని పేర్కొన్నారు. ఆ వేడుకకు హాజరైనా.. హాజరుకాకపోయినా తప్పుడు వార్తలతో తనను చంపేస్తారని చమత్కరించారు. అందుకే వివాహానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని.. అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో అది కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. 48 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ వారాంతంలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ వేడుక బహమాస్‌లో జరగనుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వివాహానికి సన్నిహితులను మాత్రమే ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. 2020లో ట్రంప్ జూనియర్‌కు ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరగ్గా.. తర్వాత దానిని రద్దు చేసుకున్నారు. అనంతరం మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో ట్రంప్ జూనియర్ గతేడాది ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు.

# ట్విశా శర్మ మృతిలో వీడని మిస్టరీ

**ఆత్మహత్యకు ముందు సెలూన్‌ను సందర్శించినట్లు గుర్తింపు**

ముంబై: దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన మాజీ మిస్ పుణె, ఎంబీఏ గ్రాడ్యుయేట్ ట్విషా శర్మ మృతి కేసుకు సంబంధించి పలు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె ఇంట్లో ఉరివేసుకుని కనిపించడానికి కొన్ని గంటల ముందే ఓ సెలూన్ షాప్‌ను సందర్శించింది. సంబంధిత సీసీటీవీ ఫుటేజీ బయటకు వచ్చింది. సుమారు 3 గంటలసేపు సెలూన్‌లో ఉన్న ట్విషా.. హెడ్ మసాజ్, పెడిక్యూర్ చేయించుకున్నట్టు కనిపిస్తోంది. ట్విషా.. మే 12న మధ్యాహ్నం 3:12 గంటల ప్రాంతంలో సెలూన్‌లోకి వెళ్లి, సాయంత్రం 6:15 గంటలకు బయటకు వెళ్లారని సెలూన్ షాప్ యజమాని కిరణ్ పారిహార్ తెలిపారు. ఆ తర్వాతి రోజు ట్విషా అత్త గిరిబాలా సింగ్ ఆమె వివరాలపై పదే పదే ఆరా తీశారన్నారు. 'ట్విషా శర్మ.. మా సెలూన్‌కు తరచుగా వస్తుంటారు. గతంలోనూ ఆమె నాలుగైదుసార్లు వచ్చారు. అయితే.. ఈసారి సుమారు 9 నెలల విరామం తర్వాత వచ్చారు. మరుసటి రోజు ఉదయం గిరిబాల సింగ్.. ట్విషా సెలూన్‌కు వచ్చినప్పటి సీసీటీవీ ఫుటేజీ కావాలని ఫోన్ చేశారు' అని కిరణ్ చెప్పారు. తన కోడలు ట్విషా.. సెలూన్‌కు ఎప్పుడు వచ్చించో, ఏ సమయంలో తిరిగి వెళ్లిందో స్పష్టంగా తెలపాలని గిరిబాలా సింగ్ కోరినట్టు షాప్ యాజమాని చెప్పారు. అలాగే ఆమె ఏ రకంగా డబ్బు చెల్లించారో.. ఆమె సెలూన్ సందర్శనకు సంబంధించి ఏదైనా ప్రూఫ్ లేదా రికార్డ్స్ కావాలని ఆమె పదే పదే అడిగారన్నారు. అయితే.. ట్విషా ఆ సమయంలో తనకు ఎలాంటి నగదు చెల్లించలేదని, గతంలోనే ప్రీపెయిడ్ ప్యాకేజీ తీసుకున్నారని పారిహర్ చెప్పారు. ఆ తర్వాత గిరిబాలా నుంచి మరోసారి ఫోన్ వచ్చిందని.. ట్విషా యోగక్షేమాల గురించి అడగ్గా.. ఆమె చనిపోయారని సమాధానమిచ్చినట్టు యజమాని చెప్పుకొచ్చారు. కాసేపటికే లాయర్ వస్త్రధారణతో కూడిన ఐదారుగురు వ్యక్తులు తన షాప్ వద్దకు వచ్చి.. తాము అడ్వకేట్లమని పరిచయం చేసుకుని సీసీటీవీ ఫుటేజీ తీసుకెళ్లారని పేర్కొన్నారు. అయితే.. తాము న్యాయవాదులమని చెప్పుకున్న ఆ బృందంలోని సభ్యుల గుర్తింపులు తెలియరాలేదు. దీంతో ట్విషా శర్మ మృతికేసు ఇంకా మిస్టరీగానే ఉంది. పోస్ట్‌మార్టం నివేదిక, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు ప్రకారం.. ట్విషాది ఆత్మహత్యేనని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో ఆమె కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ట్విషా మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించేందుకు మధ్యప్రదేశ్ హైకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే.. పది రోజులుగా పరారీలో ఉన్న భర్త సమర్థ్ సింగ్‌ను ఎట్టకేలకు పోలీసులు మే 22న అరెస్ట్ చేశారు.

# యర్కారంలో బగ్గుమన్న రాజకీయ కక్షలు

**బి ఆర్ ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ భర్త మధు హత్య**

**సూర్యాపేట మే 23 మనసాక్షి**

సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో రాజకీయ కక్షలు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మౌనిక భర్త చింతలపాటి మధు దారుణ హత్యకు గురైయ్యారు. నిన్న ఉదయం 10 గంటలకు సూర్యాపేటలో తన నివాసం నుండి పని నిమిత్తం బయటకు వెళ్లిన మధు సాయంత్రం నుండి ఫోన్లో సైతం అందుబాటులో లేకుండా పోయాడు. రాత్రి 10 గంటలకు మధు హత్యకు గురయ్యాడని ప్రచారం జరగగా అర్ధరాత్రి 1.30 గంటలకు యర్కారం గ్రామ శివారులోని ఓ పిల్ల కాలువలో హత్య చేసిన మధు మృతదేహాన్నీ పోలీసులు గుర్తించి మృతదేహాన్ని హుటాహుటిన సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

యర్కారం గ్రామం ఫాక్షన్ పరంగా సున్నితమైన గ్రామం కావడంతో గ్రామంలో పోలీసులు పికెట్ పెట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతుడు మధు మాజీ సర్పంచ్ మిద్దె రవీందర్ హత్య కేసులో నిందితుడు కావడంతో రవీందర్ వర్గీయులు హత్య చేశారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు .



జరిగిన మధు హత్య వరకు సుమారుగా ఎనిమిది మంది రాజకీయ కక్షలు బలైయ్యారు . 1985 లో యలగందుల సిద్దయ్య హత్య తరవాత కాంగ్రెస్ నేత పల్లె ఈదయ్య అనంతరం 1996 సిద్దయ్య కుమారుడు అజయ్ హత్యకు గురైయ్యాడు అప్పటి నుండి గ్రామం నీవురుగప్పిన నిప్పులా మారింది. అజయ హత్య జరిగిన కొద్దీ రోజులకే అప్పటి గ్రామ సర్పంచ్ మిద్దె రవీందర్ పై హత్యా యత్నం జరిగింది ఆ ఘటనకు చింతలపాటి చిన్న రమేషే కారణమని భావించి 1999లో రమేష్ ని హత్య చేశారు . రమేష్ హత్య అనంతరం కొంత కాలం ప్రశాంతంగా ఉన్న గ్రామం తిరిగి 2007లో మిద్దె రవీందర్ హత్యతో భగ్గుమంది . రవీందర్ హత్యతో పోలీసులు గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి గ్రామంలో మరో ఘటన జరగకుండా అన్ని వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి సమన్వయం చేశారు .కొద్దీ రోజులపాటు పోలీసుల చర్యలు ఫలితాల ఇచ్చి గ్రామం ప్రశాంతంగా మారింది . ఇంతలోనే 2020 లో మాజీ సర్పంచ్

ఒంటెద్దు వెంకన్నని గ్రామంలో దారుణంగా హత్య చేశాడు ప్రత్యర్థి వడ్డే ఎల్లయ్య అయితే 2024 ఎల్లయ్యని జగ్గయ్యపేట సమీపంలో అతని ప్రత్యర్థి శ్రీకాంతా చారి హత్య చేశాడు. చింతలపాటి మధు 25 ఏళ్ళ క్రితం జరిగిన గ్రామ మాజీ సర్పంచ్ మిద్దె రవీందర్ హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు తాజా ఘటన రవీందర్ వర్గీయులు చేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు . వరుస హత్య ఘటనలతో గ్రామం మాత్రం అట్టుడికిపోతుంది , గ్రామం పెరు చెబితేనే హడలిపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని కుటుంబాలు రాజకీయ కారణాలతో నలిగిపోయి గ్రామం వదిలి వెళు న్నారు. పోలీసులు ఇప్పటికైనా గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టి మునుముందు ఎలాంటి ఘటనలు, హత్యలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

# సి.సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రామసముద్రం మే 23 మనసాక్షి**

రాజంపేట గ్రామీణాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం రాజంపేట మండలంలోని పులపత్తూరు గ్రామం నందు పర్యటిస్తూ వ్యయంతో నిర్మిస్తున్న నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి జగన్ మోహన్ రాజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పల్లె ప్రగతి,సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సిసి రోడ్ల నిర్మాణం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని,తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కుంటుపడ్డాయని జగన్ మోహన్ రాజు ఆరోపించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక "పల్లె పండుగ" వంటి కార్యక్రమాల ద్వారా సి.సి రోడ్ల పనులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చూడాలని,గుత్తేదారుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గంధం మల్లికార్జున రాజు,గ్రామ ప్రధాన కార్యదర్శి కార్తీక్ వర్మ,బూత్ కన్వీనర్ శివకుమార్ రాజు,టిడిపి సీనియర్ నాయకులు వెంకటరాజు,రాజగోపాల్ రాజు,చిన్నపరాజు,సుజయ్ కుమార్ రాజు శివప్రసాద్ రాజు,అబ్బయ్య రాజు, కసిరాజు,సురేష్ కుమార్,ఈశ్వరయ్య,సుబ్బ నరసయ్య,కుంభగిరి ఈశ్వరయ్య,టీడీపీ సీనియర్ నాయకులు చెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందండి



**హన్వాడ, మే 23, మన సాక్షి :**

ప్రతి ఒక్క రైతు తక్కువ యూరియా వాడి పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందాలని పాలెం వ్యవసాయ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ డి శశి భూషణ్ సూచించారు. హన్వాడ మండలం వేపూర్ గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశి భూషణ్ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. అవసరం మేరకే పంటలకు రసాయనాలను వినియోగించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని వారు అన్నారు. అధిక దిగుబడి వచ్చే అవకాశాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ హరి వివిధ గ్రామ సర్పంచులు, రైతులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతన తో మానసిక ప్రశాంతత



**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వద్యా రమేష్ నాయక్..**

**చింతపల్లి. మే 23 మనసాక్షి.**

దైవచింతన తో మానసిక ప్రశాంతత నెలకొంటుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వద్యా రమేష్ నాయక్ అన్నారు. పీఏ పల్లి మండలంలోని నక్కల పెంట తండాలో కొలువైన శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో బోర్ వేయించడంతోపాటు సొంత నిధులతో విద్యుత్ మోటార్ ను గుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలనిభక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ జోహార్ లాల్, గురు స్వామి మోతిలాల్, గుడి చైర్మన్ శ్రీధర్, గ్రామ పెద్దలు ధర్మానాయక్ మోతిలాల్,చందా,గణేష్, వస్త్రం చందు, అమ్రు నాయక్, అంతిలాల్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, మల్లాపురం మాజీ సర్పంచ్ వెంకటయ్య, మురళి గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

**శేరిలింగంపల్లి 23 మే మన సాక్షి**



దీర్ఘకాలికంగా ఉన్న సెంట్రింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కొండాపూర్ సెంట్రింగ్ యూనియన్ చైర్మన్ విశ్వనాథ్ యాదవ్ అధ్యక్షులు రాము యాదవ్ జనరల్ సెక్రెటరీ సామ ఎల్లారెడ్డి వైస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి సంయుక్తంగా డిమాండ్ చేశారు. సెంట్రింగ్ రేటు 51 రూపాయలు పెరగాలని కార్మికులకు ఈఎస్ఐ కార్డు ఇవ్వాలని ప్రతి సైట్లో సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలను అరికట్టాలని ఈనెల 16వ తేదీ నుండి సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ యూనియన్ సమ్మె చేయడం జరుగుతుందని డిమాండ్ చేశారు. 8వ రోజు సమ్మెలో భాగంగా కొండాపూర్ యూనియన్ నుండి ధర్నా చౌక్ వరకు సుమారు 200 మంది కాంట్రాక్టర్స్ టూవీలర్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. జనరల్ సెక్రెటరీ సామ ఎల్లారెడ్డి మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన సమస్యలను యూనియన్ విజ్ఞప్తి చేశారు. సమ్మెలో సెంట్రింగ్ కార్మికులు కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు

# ఆన్లైన్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రామసముద్రం మే 23 మనసాక్షి**

రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని 10 క్లస్టర్ల పరిధిలో నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

శనివారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులుక్లస్టర్ ఇన్చార్జ్ లు యూనిట్ ఇన్చార్జ్ లుగ్రామ అధ్యక్షులుబూత్ కన్వీనర్లతో సాయంత్రం నిర్వహించిన సమావేశంలో జగన్ మోహన్ రాజు మహానాడు నిర్వహణపై పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించడంతో,నియోజకవర్గంలో 10 క్లస్టర్లలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నము జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ పట్టణ అధ్యక్షులు అన్ని మండలాల అధ్యక్షులుక్లస్టర్ ఇన్చార్జుయూనిట్ ఇన్చార్జుగ్రామ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పాండురంగారావు

**చింతపల్లి. మే 23 మన సాక్షి.**



తెలంగాణ ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేల్లం పాండురంగారావు ఏకగ్రీవంగాఎన్నికయ్యా. నల్గొండ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ని సార్ కళా ప్రాంగణంలో నిర్వహించన తెలంగాణ ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా 4వ మహాసభలో చేల్లం పాండురంగారావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటే నా ప్రాణం ప్రజల కోసం ప్రజా చైతన్యం కోసం సామాజిక సమస్యలపై నా పోరాటం అన్నారు. మారిపోతుంది నా పాట సాగుతుందని మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో జన్మించిన పాండురంగారావు గ్రామం మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నా పాట ద్వారా ఎదగడం సంతోష కరమన్నారు. నా పాట ప్రజల వైపు ప్రజా చైతన్యం కోసం పయనిస్తుందని నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నిక చేసిన జిల్లా పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయ సంస్కృతికి వ్యతిరేకంగా సమాజ హితం కోసం మంచివైపు పాటను తూటాగమలుచుకొని సమాజ చైతన్యం కోసం నా జీవిత ప్రయాణం కొలసాగుతుందని వారు పేర్కొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**రామసముద్రం మే 23 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మూగవాడి గ్రామంలో ని గుండ్ల పల్లె గ్రామంలోని పాఠశాల లో శనివారం గుండ్లపల్లె శివారెడ్డి ఆధ్వర్యంలో స్వాస్థ్య ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు, ఉదయం నుండి గ్రామస్థులకు రోగులకు వైద్య సేవలు అందించాలని టిడిపి సీనియర్ నాయకులు గుండ్లపల్లె శివారెడ్డి వైద్యాధికారులను కోరారు. ఈ వైద్య శిబిరంలో స్వాస్థ్య ఆసుపత్రి డాక్టర్ లు ఆదర్ష్, జనరల్ మెడిసిన్ శశికళ,కీర్తీష్ వైద్య సిబ్బంది ప్రజలకు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, ముఖ్యం గా గ్రామాల్లో ఉన్న ప్రజలకు బి పి, షుగర్, మోకాళ్ళు నొప్పులు వివిధ జబ్బులతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. అత్యవసర జబ్బులు కలిగిన వారికి మదనపల్లి లోని స్వాస్థ్య ఆసుపత్రికి రెఫర్ చేశారు,ఆసుపత్రి డాక్టర్ లు మాట్లాడుతూ స్వాస్థ్య ఆసుపత్రి లో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని జనరల్ మెడిసిన్ ఆర్థో పెడిక్, ప్రసూతి వైద్య విభాగము, జనరల్ సర్జరీ, ఫిజియో థెరపి దంతవైద్య విభాగం, పిల్లలవైద్య విభాగం వెంటిలేటర్ సదుపాయం కలదని, అత్యవసర యాక్సిడెంట్ కేసులు చూడడం జరుగుతుందని, స్త్రీలకు సంబందించిన వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందిస్తామని, ముఖ్యం గ్రామాంతర ప్రజలకు ఒపీ లు ఉచితంగా చూడడం, హాస్పిటల్ ఇన్ పేషట్లుకు బెడ్ చార్జీలు ఉచితమని ప్రొసీజర్ చార్జీలు ఉండవని, ఆసుపత్రి లో మందులు, డయా గోస్టిక్స్ చార్జీ లు, ఆపరేషన్ కు ఉపయోగించే వస్తువులు పై మాత్రమే తీసుకుంటారని ప్రతి రోజు అన్ని విభాగాలకు సంబందించిన డాక్టర్ లు అందుబాటులో ఉంటారన్నారు, ఈ ఉచిత శిబిరంలో 160మంది గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని టిడిపి సీనియర్ నాయకులు గుండ్ల పల్లె శివారెడ్డి తెలిపారు, ఈ ఉచిత వైద్య శిబిరం మాగ్రామ పంచాయతీ లో నిర్వహించినందుకు మీ ఆసుపత్రి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నా, ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన డాక్టర్ లకు, వైద్య సిబ్బంది కిభోజనం వసతి శివారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు, ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ లు ఆదర్శ్, శశికళ, కీర్తీష్,ఆసుపత్రి వైద్యులు హాస్పిటల్ మార్కెటింగ్ ఫీల్డ్ ఆఫీసర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్కే ఫౌండేషన్ చేయూత

**చింతపల్లి. మే 23 మన సాక్షి.**



నిరు పేద కుటుంబాలకు ఆర్కే ఫౌండేషన్ స్వాజన్యంతో చేయూతను అందించడం జరుగుతుందని దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్ అన్నారు. నేరడ గొమ్ము మండలం కేంద్రంలోని ఓ మహిళ కుటుంబానికి 15,000, రూపాయల అర్థిక సహాయంఅందజేశారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితి నీ చూసి వారి నూతన గృహ నిర్మాణం కోసం బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో 50 బస్తాలు సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రామ కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ బాలయ్య, మాజీ ఎంపీపీ అరకంటి రాములు,నేరడగొమ్మ సర్పంచ్ పులికంటి సుధాకర్, అరెకంటి విజయ్ , చర్చి పాస్టర్ ప్రసాద్, ఆర్కే ఫౌండేషన్ సభ్యులు ఎరగదిండ్ల రామ కృష్ణ,పొట్ట విజయ్, కరాట శ్రీనివాస్, జరుపల లింగం, గార్లపాటి శ్రీనివాస్, అరేకంటి యేసయ్య, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు విరాళాలు

**చింతపల్లి. మే 23 మన సాక్షి.**



చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దక్షిణ మండపం నిర్మాణానికి గ్రామ ప్రజలు,యువత స్వచ్ఛందంగా విరాళాలు అందించడం అభినందనీయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. శనివారం కలకొండ లక్ష్మి మల్లేశం 1,00116/-(ఒక లక్ష నూట పదహారు రూపాయలు),కుర్మేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్ 51,000/- యాభై ఒక్క వేల రూపాయల విరాళాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దక్షిణ మండప నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు అంకం అంజూర, ఉల్పాల శేఖర్ రెడ్డి, ఎస్.గోవర్ధన చారి సి మర్ల శ్రీను యాదవ్, గ్రామ పెద్దలు దాతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడదెబ్బతో యువకుడు మృతి.


**తుంగతుర్తి మన సాక్షి మే 23.**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మండలానికి చెందిన 12వ వార్డు కు చెందిన చెవు గాని. ప్రసాద్ ఇతనికి 33 సంవత్సరాలు ఇతడు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈరోజు మధ్యాహ్నం వడదెబ్బతో మరణించాడని వారి బంధువులు తెలపడంతో గ్రామస్తులు దుఃఖసాగరంలో మునిగారు వారి కుటుంబ సభ్యులు అకస్మార స్థితిలో హఠాత్తుగా మరణించడం జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారని వారి వీధి స్నేహితులు. ప్రజలు వారి బంధువులు తెలిపారు. గత కొన్ని రోజుల నుండి వేసవిలో ఉష్ణోగ్రతలు 40 నుండి 45 డిగ్రీలు పెరగడంతో రెడ్ అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం పలు శాఖల అధికారులు ప్రజలను అప్రమత్తం చేసినప్పటికీ కొన్ని మండలాలలో అనుకోని పరిస్థితులలో ఎండలో తిరగడంతో ఇలా ఎండ దెబ్బతో చనిపోవడం జరుగుతుందని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ఉష్ణోగ్రతలు తగ్గే వరకు ఎన్ని పనులు ఉన్నా బయటికి వెళ్ళవద్దని ఆరోగ్యశాఖ పోలీస్ శాఖ ప్రజలకు అవగాహన తెలియపరిచినప్పటికీ ఉష్ణోగ్రతలు బాగా పెరగడంతో ఇలా వడదెబ్బ తగిలి హఠాత్తుగా వృద్ధులు యువకులు అని తేడా లేకుండా చనిపోవడం జరుగుతుందన్నారు. కావున తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు తెలియపరుస్తున్నారు.

# ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, మే 23 మనసాక్షి :-**



మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, మైనర్లు వాహనాలు నడుపుతూ ట్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.

జిల్లా కేంద్రం లో శనివారం రోజు ట్రాఫిక్ నిబంధనలు పాటించని ట్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారి పై మొత్తం 35 కేసులు నమోదు చేసి 38000/- జరిమానా విధించడం జరిగింది అని తెలిపారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రూ. 3.66 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం శంకుస్థాపన

పటాన్చెరు, మే 23/(మన సాక్షి):



పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ డివిజన్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలు, విలీన గ్రామాలలో 3 కోట్ల 66 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పటాన్చెరు సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శర వేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు.

## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి




మేడ్చల్ మల్కాజిగిరి మే 23 మన సాక్షి

బక్రీద్ పండుగ నేపథ్యంలో మల్కాజ్గిరి పోలీస్ కమీషనర్ సుమతి ఆధ్వర్యంలో నేరడ్మెట్ సిపి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు (మల్కాజిగిరి మున్సిపాలిటీ, వెటర్నరీ డాక్టర్, రెవెన్యూ, వాటర్ వర్క్స్, ఫైర్ డిపార్ట్మెంట్, మెడికల్, రోడ్ ట్రాన్స్పోర్ట్)లతో కలిసి ముస్లిం, గోరక్షక్ సభ్యులతో విడివిడిగా సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బక్రీద్ వంటి ముఖ్యమైన పండుగలను పరస్పర సహకారంతో జరుపుకోవడం వల్ల సమాజంలో ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.

పండుగ రోజుల్లో ఎలాంటి అపోహలు, వదంతులు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. అనుమానాస్పద వాహనాలు, అక్రమరవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై మీ దృష్టిలో వస్తే చట్టాన్ని చేతిలో తీసుకోవద్దని, పోలీసువారికి సమాచారం ఇచ్చి వారికి సహకరించవలసిందిగా కోరారు. గోవులను తరలించే వాహనాలను అడ్డుకోవడం, వ్యక్తులపై దాడులు చేయడం, బలవంతంగా తనిఖీలు చేయడం వంటి చర్యలు పాల్పడరాదని గో రక్షక్ సభ్యులను సూచించారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి, వదంతులను నమ్మకుండా భాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వం అనుమతించిన ప్రదేశంలోనే జంతువధ నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో జంతు అవశేషాలు ఉంచకుండా పరిశుభ్రత పాటిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి అనురాధ, మల్కాజ్గిరి డిసిపి సిహెచ్ శ్రీధర్, ఉప్పల్ డిసిపి సురేష్, ఎస్బి డిసిపి జి నరసింహారెడ్డి, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషారాణి, అడ్మిన్ డిసిపి ఇందిరా, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అభివృద్దే ధ్యేయం



శేరిలింగంపల్లి 23 మే మన సాక్షి

మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో రూ. 5 కోట్ల 85 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని తెలిపారు. నల్లగండ్ల హుడా కాలనీలో చేపడుతున్న బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫేస్ వెరిఫికేషన్ చేయించుకోవాలి

కంగ్టి, మే 23 , మన సాక్షి :-



బోగస్ పింఛన్లను అరికట్టేందుకు ప్రభుత్వం ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను ప్రారంభించిందని కార్యదర్శి జ్ఞాన్ దేవ్ అన్నారు. శనివారం కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో 420 మంది చేయూత పింఛన్దారులు ఉన్నారని, వీరందరూ ఫేస్ వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆధార్ కార్డు, పింఛన్ ఐడి తీసుకొని రావాలని కోరారు. బ్యాంకులో పింఛన్లు పొందుతున్న ప్రతి ఒక్కరు తమ ఫేస్ అథెంటికేషన్ చేసుకోవాలన్నారు. దీంతో అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా పింఛన్లు అందుతాయన్నారు. బోగస్ పింఛన్లను తొలగించవచ్చున్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

మేడ్చల్ మల్కాజిగిరి మే 23 మన సాక్షి



ఆనంద్ బాగ్ చౌరస్తాలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం స్వామివారి జరిగే ప్రత్యేక అలంకరణలలో భాగంగా నేటి శనివారం శ్రీవారికి విశేష తులసి అలంకరణ, అలాగే దేవాలయంలో కొలువైన సాలగ్రామాన్ని ర్యాలీలో కొలువైన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో కొలువైన కేశవ, జగన్మోహిని రూపాల్లో అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. ఉపాలయంలో కొలువుదీరిన సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి ఆకు పూజ, సింధూర, వడమాల సేవ నిర్వహించిన అర్చకులు డా. తులసి వెంకట రమణ చార్యులు. ఎండాకాలం సెలవులలు కావడంతో ఆలయానికి ఉదయం నుంచి పోటెత్తిన భక్తులు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అనుక్షణం పరిశీలించిన ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కై సీపీని కలిసిన ఎమ్మెల్యే మర్రి.



మేడ్చల్ మల్కాజ్‌గిరి మే 23 మనసాక్షి

మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని కీలక అభివృద్ధి పనులపై చర్చించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని ఆర్కే పురం ఫ్లైఓవర్ మరమ్మత్తుల పనులు, అలాగే మచ్చ బొల్లారం జనప్రియ ఆర్ యు బి వద్ద జరుగనున్న అభివృద్ధి పనుల సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ అధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ కి ఎమ్మెల్యే విన్నవించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సమస్యలను సానుకూలంగా స్వీకరించి, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోహిణి, జాయింట్ ఇంజనీర్ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి



మేడ్చల్ మల్కాజిగిరి మే 23 మనసాక్షి

మల్కాజిగిరి నియోజకవర్గం లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మిర్జాల్‌గూడ డివిజన్ పరిధిలోని వాణీ నగర్ వీధి నెంబరు 2 లో 54 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, బైరు అనిల్, కిట్టు, నర్సింగ్ రావు, భిక్షపతి, రెబ్బా వాసు, శ్రీరామ్ యాదవ్, సీతా శెంకర్ యాదవ్, అజీజ్, భాగ్యవతి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్ లో కరాటే లో సత్తా చాటిన లోహిత్ మణి

పటాన్చెరు, మే 23/(మనసాక్షి):






పటాన్చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ డివిజన్ కు చెందిన జమ్మూ ఒ కశ్మీర్ లో నిర్వహించిన కరాటే ప్రీమియర్ లీగ్ నేషనల్ లెవల్ టోర్నమెంట్ లో ఎస్ఎస్ కె ఐ టీమ్ అద్భుత ప్రదర్శన చేసి ఘన విజయాన్ని నమోదు చేసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారుల మధ్య జరిగిన ఈ పోటీల్లో ఎస్ఎస్ కె ఐటీమ్ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపిస్తూ గోల్డ్ మెడల్ లోహిత్ కైవసం చేసుకున్నాడు ఈ విజయంతో గండిపేట్ పరిసర ప్రాంతాల్లో క్రీడాభిమానుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ టోర్నమెంట్ లో ఎస్ఎస్ కె ఐ టీమ్ మొత్తం 7 గోల్డ్ మెడల్స్, 8 సిల్వర్ మెడల్స్, 9 బ్రాంజ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయిలో తమ స్థాయిని చాటింది. ప్రతి విభాగంలో క్రీడాకారులు ధైర్యంగా పోరాడి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. ముఖ్యంగా ఫైనల్ రౌండ్లలో చేసిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుం ది. ఈ విజయాల్లో ప్రత్యేకంగా తెల్లాపూర్ కు చెందిన లోహిత్ అద్భుతంగా రాణించి ఒక సిల్వరెమెడల్, ఒక బ్రాంజ్ మెడల్ సాధించడం విశేషం. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం ద్వారా తన గ్రామానికి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. లోహిత్ మణి ప్రదర్శనను చూసిన క్రీడా నిపుణులు అతడికి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన మాస్టర్ అనిల్ కుమార్ పాత్ర ఎంతో కీల కమని క్రీడాకారులు తెలిపారు. ఆయన శిక్షణ, క్రమశిక్షణ, నిరంతర ప్రోత్సా హంతోనే ఈ ఘన విజయం సాధ్యమైం దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్.కె. ఐ టీమ్ సభ్యులకు, విజేతలకు స్థానిక క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఈద్గాలో ఏర్పాట్లు పర్యవేక్షించిన అధికారులు

కరీంనగర్ మే 23, మనసాక్షి :



కరీంనగర్ నగరంలోని ప్రముఖ రేకుర్తి సాలెహ్ నగర్లోని ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగ ఏర్పాట్ల నిమిత్తం ఈద్గాను సందర్శించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్డిఓ మహేశ్వర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ ఎస్సై సామామూర్తి తహసిల్దార్ లక్ష్మి లతోపాటు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు ఇబ్రహీం బియబాని, మాజీద్ హుస్సేన్, ఎస్సార్ డెకోరేటర్ యజమాని రిజ్వాన్ తదితరులు హాజరయ్యారు. బక్రీద్ సందర్భంగా వేసవికాలం దృష్ట్యా ఈద్గాలో చేయాల్సిన ఏర్పాట్లపై గులాం అహ్మద్ హుస్సేన్ గారు జిల్లా కలెక్టర్ కు, సిపికి పలు సలహాలు సూచనలు చేశారు.

## ఓయూ లో అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



నాచారం,మే23,మన సాక్షి:

ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపకుల నియామకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఓయూ ఏబీవీపీ అధ్యక్షుడు గెల్లు శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితిలో పెద్దగా మార్పులు చోటుచేసుకోలేదన్నారు. రెండు ప్రభుత్వాలు మారినా యూనివర్సిటీల అభివృద్ధి, అధ్యాపక నియామకాల విషయంలో స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇటీవల రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి యూనివర్సిటీలో రిక్రూట్మెంట్ చేపడతామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి నోటిఫికేషన్ విడుదల కాకపోవడం విద్యార్థులను నిరాశకు గురిచేస్తోందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మొత్తం సుమారు 1268 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా ప్రస్తుతం కేవలం 312 మంది రెగ్యులర్ ప్రొఫెసర్లతోనే యూనివర్సిటీ నడుస్తోందని పేర్కొన్నారు. అధ్యాపకుల కొరత కారణంగా పరిశోధన రంగం తీవ్రంగా దెబ్బతింటోందని, విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. అనేక విభాగాలు గెస్ట్ ఫ్యాకల్టీ ఆధారంగా నడుస్తుండటం వల్ల విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు సరైన గైడెన్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని గెల్లు శేఖర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలస్యం చేయకుండా రిక్రూట్మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎలవానెల్లూరు శ్రీలక్ష్మినరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం మే 23 మనసాక్షి



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఎలావానెల్లూరు గ్రామంలో కొలువై న శ్రీలక్ష్మినరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు ,ఆలయ ప్రాంగణాన్ని పచ్చని తోరణాలు కట్టి అలంకరణ చేశారు,ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ శనివారం ఉదయం స్వామివారి ఆలయాన్ని శుద్ధి చేసి మూల విగ్రహానికి గంధం, పన్నీరు జలంతో వేదమంత్రాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి స్వామి వారికి మంగళహారతులు పట్టి స్వామివారిని భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు.

## నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**హన్వాడ, మే 23, మన సాక్షి:**



హన్వాడ మండలం పెద్ద దర్పల్లి గ్రామ పరిధిలోని ఒకటో వార్డులో ఉన్నటువంటి బోరు పంపు పని చేయడం లేదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండాకాలం నీటి సమస్య లేకుండా బోర్ పంపు కు మరమ్మత్తులు శనివారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుముడాల దీప్తి రఘురాం గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండా ఉండడానికి ఒకటో వార్డులో బోరు రిపేరు చేయించడం జరిగిందని వారు అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. గ్రామ ప్రజలు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలిఎస్పీ డాక్టర్ వినీత్.

**నారాయణపేట టౌన్ మే 23 మనసాక్షి :-**




బక్రీద్ పండుగను నారాయణపేట జిల్లాలో శాంతియుత వాతావరణంలో జరుపుకో వాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.బక్రీద్ పండుగ సందర్భంగా టీమ్ బక్రీద్ నారాయణపేట ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పరి శుభ్రత పాటించండి, రోడ్లపై చెత్త వేయవద్దు అనే అవగాహన బ్యానర్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సామాజిక చైతన్యం కల్పిం చడం, పరిశుభ్రతపై అవగా హన కార్యక్రమాలు నిర్వహి స్తున్న టీమ్ బక్రీద్ సేవలను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు అబ్దుల్ సలీం అడ్వకేట్, అమీర?ద్దీన్ అడ్వకేట్, మహ్మద్ తఖీ చాంద్, సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారీతో పాటు టీమ్ బక్రీద్ సభ్యులు మరియు కన్వీనర్లు ఫారూఖ్ అహ్మద్, అనీస్ గద్వాల్, హాఫిజ్ మహ్మద్ తఖీ, నజీర్ షాపూరి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు వద్ద రైస్ మిల్ యాజమాన్యం దోపిడి

**వెల్దండ మే 23 మన సాక్షి:**



రైతులే రాజు అని చెప్పే కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువెత్తు ముంచుతుందని,పేరు కు ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తున్నాము అని చెప్పుతూ రైతులను మోసం చేస్తుందని వెల్దండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆందోళన వ్యక్తంచేశారు.ఇంత ఎడ కాలం మ్యాచర్ రావాలి అంటే ఎలా వస్తాది.రైతులు వడ్లు తయారు చేయలేదు మ్యాచర్ రావడానికి,పొట్ట కోసం పంట పండిస్తున్నారు.ఇలా ఒక సంచి ఇవన్నీ తిస్తున్నారు.
ఒక సంచి మొత్తం 40 కిలోల బరువు వస్తుంది అందులో 4 లేదా 5 కిలోలు తిస్తున్నారు.అంటే ఒక క్వింటాలు కి 10 కిలోల వడ్లు తిస్తున్నారు. అంటే 100 బస్తాలు అయితే 5 క్వింటాళ్ల వడ్లు తిస్తున్నారు. ఎంది ఏం దోపిడి , ఇది ఏం న్యాయం,ఈ దోపిడి వ్యవస్థ ను కల్వకుర్తి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ వడ్ల దోపిడి నివారించాలని బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు అన్నారు.ప్రతి రోజూ డిఆర్డీవో, ఎమ్మార్వో ఆ రైస్ మిల్ కొనుగోలు కేంద్రాలో వెళ్లి రైతుల సమస్యలు, వారి బాధలను తెలుసుకొని రైతు లకు లాభం జరిగే విధంగా చూడాలని కోరారు.ప్రభుత్వం వడ్లు కొనుగోలు కేంద్రాలో రైస్ మిల్ లో ఇంత దోపిడి జరుగుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి,నాయకులు రైతుల బాధలను పట్టించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు డిమాండ్ వ్యక్తం చేసింది .ఇదేవిధంగా రైస్ మిల్ లో వడ్ల దోపిడి జరిగితే రైతులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బైఠాయిస్తామని హెచ్చరించారు.

## 25 న ప్రజాపాలన మహిళా వారోత్సవాలు.

**నారాయణపేట టౌన్, మే 23 మనసాక్షి :-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న మహిళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి రాజేందర్ గౌడ్ తెలిపారు. సందర్భంగా ఈ నెల 25వ తేదీ ఉదయం 8:30 గంటల నుండి పోషణ కార్యక్రమం లో భాగంగా నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపం లో ఉన్న ఎస్ ఆర్ గార్డెన్ లో జిల్లా స్థాయి పోషణ కార్యక్రమం నిర్వహించబ డనినీ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాస్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాల తయారీ ప్రదర్శన,తల్లులు, తండ్రులు, అంగన్ వాడీ టీచర్లు, ఆయాల మధ్య వంటల పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించడం,ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటించడం,జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండడంపై సామూహిక పోషకాహార అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఆరోగ్య శాఖతో సమన్వ యం చేసుకొని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, సీడీపీఓలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు నిర్దేశించిన సూచనల మేరకు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి.

**నారాయణపేట టౌన్,మే 23 మనసాక్షి :-**

దేశవ్యాప్తంగా విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి ఇన్నేళ్లవుతున్నా, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశా లల్లో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపు నిబంధనను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది, భారతీయ జనతా పార్టీ నాయకుడు రఘువీర్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు బిల్లు ను కేంద్ర ప్రభుత్వం చట్టంగా మార్చి 2010 ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా అమ లులోకి తెచ్చిందని గుర్తుచేశారు. ఈ చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరికీ 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు నిర్బంధ ప్రాథమిక విద్యను ఉచితంగా అందించాల్సి ఉందన్నారు. ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా 25 శాతం సీట్లను పేద విద్యా ర్థులకు ఉచితంగా కేటాయిం చాలని చట్టం చెబుతున్నా, రాష్ట్రంలో దాని ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. గత 15 ఏళ్లుగా రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్సై యుగేందర్ రెడ్డికి సర్పంచ్ సన్మానం




**వెల్దండ మే 23 మన సాక్షి**

: వెల్దండ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డిని మండలంలోని బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందోజు శ్రీనివాస్ చారి, కొమ్ము రవి, జక్కుల పెద్దయ్య, రామాంజనేయులు ,కొర్ర శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 20న మెగాలోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ బోయ శ్రీనివా సులు

**నారాయణపేట టౌన్, మే 23 మనసాక్షి :-**



వచ్చేనెల జూన్ 20న జరిగే మెగా అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని నారాయణపేట జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు అన్నారు. శనివారం జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జూన్ 20న శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబ డునని న్యాయమూర్తులకు, పోలీస్ అధికారులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారు లు సద్వినియోగం చేసుకుం టే కేసులు త్వరగా పరిష్కార మై సత్వర న్యాయం అందుతుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని
సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకో వాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగ తనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండ్డ బుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్,
ఎం ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసుల గురించి ఆరాదీశారు.అలాగే ఎం బి డబ్ల్యూ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండిం గ్ లో ఉంటే త్వరగా ఎంక్వ యిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయ మన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొనెల తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని న్యాయమూర్తులకు,పోలీస్ అధికారులకు సూచించారు. రాజీమార్గం ద్వారా 80 నుంచి 95 శాతం వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి సాయి మనోజ్ , జూనియర్ సివిల్ జుడ్జే కే అవినాష్, పోలీస్ అధికారులు, కోర్ట్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో యువతకు ఉపాధి బాట

### 31 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక.

**నారాయణపేట టౌన్, మే 23 మనసాక్షి :-**




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళి కలో భాగంగా నారాయణ పేట జిల్లాకు చెందిన 31 మంది యువతీ యువకులకు సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువజన క్రీడా వారోత్సవాలను పుర స్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈనెల 1వ తేదీన మహబూబ్ నగర్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాల కు ఎంపికైన నారాయణపేట జిల్లా అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆర్డర్ కాపీ లను అందజేసి అభినందిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. తగిన అర్హత, నైపుణ్యాలు కలిగిన స్థానిక యువతీ యువకులకు రాబోయే రోజుల్లో జిల్లా యంత్రాంగం సహాయం చేయడానికి సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు. జీవితంలో అనుకున్నది సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. 20 ఏళ్ల తర్వాత మనం ఎలా ఉండాలని అనుకుంటామో అందుకోసం ఈ రోజు మనం ఏం చేయాలో తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగం చిన్నదా పెద్దదా అని కాకుండా ఇష్టంతో పని చేయాలని అప్పుడే అనుకున్నది సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్ శెట్టి డి.పి.ఆర్.ఓ.రషీద్, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

**అందోలు, మే 23, మన సాక్షి**




: సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండలానికి చెందిన రైతులు నిరసనగా శనివారం పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, స్థానిక యువజన సంఘాలు మద్దతు పలికాయి. సుల్తాన్‌పూర్ గ్రామం నుంచి చౌటకూర్‌లోని మండల తహశీల్దార్ కార్యాలయం వరకు రైతులు పాదయాత్రను చేపట్టారు.క్షేత్రస్థాయిలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు లేక కల్లాల వద్దే నెలల తరబడి పేరుకుపోయాయని, కొనేవారే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. నాయకులు చౌటకూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
వరి ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి
, వడ్ల కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మఠం బిక్షపతి ఆరోపించారు. రైతులు చేపట్టిన పాదయాత్రకు మద్దతు తెలిపిన అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అన్నదాతల కష్టాలు ఎక్కువయ్యాయన్నారు. వర్షాకాలం దగ్గరలో ఉన్నందున కనీసం ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై స్థానిక అధికారులను నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెప్పడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా వేయరని, యూరియా ఇవ్వరని, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు చేయరని ఎద్దేవా చేశారు. రైతులను అప్పుల పాలు చేస్తూ నిలువునా ముంచుతున్న ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. తన సొంత నియోజకవర్గంలో వడ్ల కొనుగోలులో మంత్రి దామోదర రాజనర్సింహా విఫలం చెందారన్నారు. తూకాలు సక్రమంగా నిర్వహించి, దళారుల దోపిడీని అరికట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను ఏలాంటి తరుగు లేకుండా వెంటనే మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని ఖాళీ కుర్చీకి రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంటి ప్రభు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పి ఎం విశ్వకర్మ కింద పనిముట్ల పంపిణీ.



**నారాయణపేట టౌన్, మే 23 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా కేంద్రం లోని మోనేశ్వర చారి అనే విశ్వ కర్మ కు పి ఎం విశ్వకర్మ పథకం కింద దృవ పత్రంతో పాటు 30 వేల విలువగల పనిముట్లు మంజూరు అయ్యాయి. వాటిని జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఆర్థికంగా చేయూత నిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పని ముట్లతో పాటు ఆర్థిక సహాయం అందిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే.ప్రభాకర్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,నాయకులు నక్క సత్యనారాయణ,
నరేందర్,ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్ గా శ్రీనివాస్ చారి




**వెల్దండ మే 23 మన సాక్షి:**

నాగర్ కర్నూల్ జిల్లా అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి మహబూబ్నగర్ కో ఆర్డినేటర్ గా బ్రహ్మశ్రీ అందోజు శ్రీనివాస చారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ అండోజు శ్రీనివాస చారి ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. వారు మరింతగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని భావించి ఈ సముచితమైన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా ఎంపికైన వారికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ సుభాష్ చంద్రబోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిలీప్ కుమార్ శర్మ, జాతీయ అడ్వైజరీ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చిన్మయ చారి తదితరులు అభినందనలు తెలిపారు.

# పెద్ది విజయంపైనే రామ్‌చరణ్ ఆశలు

## బుచ్చిబాబు దర్శకత్వానికి కూడా సవాలే



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.... ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. అయితే ఆ తరువాత వచ్చిన సినిమాలు మాత్రం ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోయాయి. దీంతో ఇప్పుడు చరణ్ కెరీర్‌లో రాబోయే రెండు ప్రాజెక్టులు అత్యంత కీలకంగా మారాయి. ఆచార్యలో కీలక పాత్ర పోషించినప్పటికీ ఆ చిత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అనంతరం భారీ అంచనాల మధ్య విడుదలైన గేమ్ ఛేంజర్ కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. స్టార్ దర్శకుడు, భారీ బ్జడెట్, భారీ తారాగణం ఉన్నప్పటికీ సినిమా ప్రేక్షకుల అంచనాలను పూర్తిగా అందుకోలేకపోయింది. దీంతో ఇప్పుడు అభిమానుల ఆశలన్నీ చరణ్ తదుపరి చిత్రం 'పెద్ది'పై నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, పాటలు, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా చరణ్ మాస్ లుక్, రగ్గడ్ బాడీ లాంగ్వేజ్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత ఆయనను పూర్తి స్థాయి మాస్ పాత్రలో చూడబోతున్నామనే అంచనాలు అభిమానుల్లో కనిపిస్తున్నాయి. బుచ్చిబాబు తన తొలి చిత్రం ఉప్పెన తోనే దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. భావోద్వేగాలను బలంగా తెరపై చూపించడంలో ఆయన ప్రత్యేక శైలి ఉందని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. అదే ఎమోషనల్ టచ్ 'పెద్ది'లో కూడా కనిపించనుందనే టాక్ వినిపిస్తోంది. ఇక 'పెద్ది' తర్వాత చరణ్ చేయబోయే సినిమా మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎందుకంటే ఆ చిత్రానికి దర్శకత్వం వహించబోయేది సుకుమార్. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన రంగస్థలం ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా చిట్టిబాబు పాత్రలో చరణ్ నటనకు భారీ ప్రశంసలు వచ్చాయి. ఆ సినిమా ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. ఇప్పుడు మరోసారి అదే కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఒకవేళ 'పెద్ది' భారీ విజయాన్ని అందుకుంటే ఆయన మాస్ ఇమేజ్ మరింత బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత సుకుమార్ సినిమా కూడా విజయవంతమైతే గ్లోబల్ స్టార్‌గా ఆయన మార్కెట్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎఐతో నకిలీ బికినీ ఫోటలు



నెట్టింట వైరల్ కావడంపై నటి రుక్మిణీ ఆగ్రహం

'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన కొన్ని బికినీ ఫోటోషూట్ క్లిప్స్ సోషల్ మీడియాలో విపరీతంగా కనిపించడంపై న టి రుక్మిణీ వసంత్ ఆగ్రహం చెందారు. గ్రీన్ కలర్ బికినీ ధరించి ఆమె స్విమ్మింగ్ పూల్‌లోకి దిగుతున్నట్లు ఉన్న ఈ విజువల్స్ నెటిజన్లను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేశాయి. చుట్టూ కెమెరాలు, టెక్నీషియన్లు ఉండటంతో ఇది ఏదైనా అధికారిక షూట్ అయ్యి ఉంటుందని కొందరు భావించగా, మరికొందరు మాత్రం ఇది ఏఐ డీప్‌ఫేక్ అయ్యి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తంచేశారు. అయితే ఈ వివాదంపై తాజాగా నటి రుక్మిణి వసంత్ అధికారికంగా స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇంటర్నెట్‌లో తన పేరిట సర్క్యులేట్ అవుతున్న బికినీ చిత్రాలన్నీ పూర్తిగా ఎఐ ద్వారా సృష్టించిన నకిలీ ఫోటోలని ఆమె స్పష్టం చేశారు. ఆ చిత్రాలు పూర్తిగా తప్పుడు సమాచారంతో, కల్పితంగా సృష్టించబడినవని ఆమె పేర్కొన్నారు. బాధ్యతా రాహిత్యంగా ఇతరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ ఇటువంటి మార్ఫింగ్ కంటెంట్‌ను తయారు చేయడం మరియు వాటిని వైరల్ చేయడం తీవ్రమైన నేరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని తన టీమ్ చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, ఈ ఫోటోలను సృష్టించిన వారిపై, అలాగే వీటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రచారం కల్పిస్తున్న వారిపై సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నట్లు రుక్మిణి వెల్లడించారు. నెటిజన్లు ఎవరూ కూడా ఇటువంటి నకిలీ కంటెంట్‌ను ఇతరులకు షేర్ చేయవద్దని, వాటిని



# అనిరుధ్‌తో లవ్‌లో కావ్య మారన్

## త్వరలోనే వెడ్డింగ్ అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు





సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓనర్ కావ్య మారన్‌కు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ఆమె హావభావాలు, రియాక్షన్స్ తరచూ వైరల్ అవుతూ అభిమానుల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించాయి. అభిమానులు ప్రేమగా 'కావ్య పాప' అని పిలుచుకునే ఆమెకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కావ్య మారన్ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌తో ఆమె పెళ్లి జరగబోతుందనే వార్తలు పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ప్రచారం కొత్తది కాదు. గత ఏడాది నుంచే కావ్య మారన్, అనిరుధ్ మధ్య సాన్నిహిత్యం ఉందంటూ సోషల్ మీడియాలో పుకార్లు వినిపించాయి.


# నాగార్జునకు మే 23 స్పెషల్

## తొలి చిత్రం విక్రమ్ విడుదలై 23 ఏళ్లు




తన జీవితంలో 'మే 23' ఎప్పటికీ ప్రత్యేకమేనని అగ్ర కథానాయకుడు నాగార్జున అన్నారు. అందులోనూ ఈ ఏడాది మరీ స్పెషల్ అని తెలిపారు. తన మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలై నేటికి 40 ఏళ్లు అయిన సందర్భంగా ఆయన పోస్ట్ పెట్టారు. తనను ఆదరిస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. అందరికీ ధన్యవాదాలు. మే 23.. నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు.. మా నాన్న చివరి చిత్రం (మనం) 2014లో ఈరోజే విడుదలైంది. నాన్నతో పాటు నాగచైతన్య, అఖిల్‌లతో నటించే అవకాశం ఆ సినిమాతోనే దక్కింది. ఇక 40 ఏళ్ల క్రితం ఇదే రోజు నా మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలైంది. మిమ్మల్ని అలరించడం కోసం, మీ ప్రేమాభిమానాలు పొందడం కోసం నేను ఇండస్ట్రీకి వచ్చాను. 'విక్రమ్' నాకు ఎంతోమంది అభిమానులను దగ్గర చేసింది. ఇన్నేళ్లుగా నాకు అండగా నిలిచిన అభిమానులందరికీ నా కృతజ్ఞతలు. భవిష్యత్తులో మరిన్ని మే 23లను ఇలానే సెలబ్రేట్ చేసుకోవాలని కోరుకుంటున్నా' అని నాగార్జున తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నాగార్జున హీరోగా మధుసూధనరావు తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' 1986 మే 23న విడుదలై విజయాన్ని అందుకుంది. 1983లో బాలీవుడ్‌లో విడుదలైన 'హీరో' సినిమాకు రీమేక్‌గా రూపొందింది. ప్రస్తుతం కింగ్ తన 100వ సినిమాతో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. 'కింగ్ 100'అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉంది. నాగార్జున ఇందులో పలు రకాల గెటప్పుల్లో కనిపిస్తారని, ఆయన పేరు చెప్పగానే శివ, రక్షకుడుతోపాటు, 'కూలీ'లో పోషించిన సైమన్ లాంటి స్టైలిష్ పాత్రలు గుర్తొస్తాయని, వాటన్నిటినీ గుర్తుచేసేలా 'కింగ్ 100' ఉంటుందని దర్శకుడు ఇటీవల తెలిపారు.

# 200 కోట్లు రాబట్టిన కరుప్ప




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, స్టార్ హీరోయిన్ త్రిష జంటగా నటించిన తాజా చిత్రం 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' బాక్సాఫీస్ వద్ద విజయపరంపర కొనసాగిస్తోంది. విడుదలైన కొద్ది రోజులకే ఈ సినిమా భారీ వసూళ్లు నమోదు చేస్తూ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందనతో ఈ చిత్రం తమిళ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. విడుదలైన వారం రోజుల్లోనే 'కరుప్పు' ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. ముఖ్యంగా తమిళనాడులో ఈ సినిమా సాధించిన వసూళ్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చకు కారణమయ్యాయి.గత తొమ్మిది నెలలుగా తమిళనాడులో ఏ సినిమా అందుకోలేని అరుదైన ఘనతను 'కరుప్పు' సాధించింది. కేవలం తమిళనాడు రాష్ట్రంలోనే రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రాన్ని పంపిణీ చేసిన డిస్ట్రిబ్యూషన్ వర్గాలు కూడా ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కలెక్షన్లలో ప్రధానంగా తమిళ వెర్షన్ నుంచే అధిక ఆదాయం వచ్చినప్పటికీ, తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైన సినిమా కూడా మంచి ఆదరణ పొందుతోంది.

# అఖిల్ లెనిన్ టీజర్ విడుదల

## అక్కినేని అభిమానుల్లో ఉత్సాహం

అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'లెనిన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. యువ దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే సినిమా అనౌన్స్‌మెంట్‌తో మంచి అంచనాలు ఏర్పడగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది.ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. మరోవైపు అక్కినేని నాగార్జున సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా, 'లెనిన్' టీజర్‌ను విడుదల చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.




విడుదలైన టీజర్‌లో అఖిల్ స్టైలిష్ లుక్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్ కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన చెప్పిన డైలాగులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మనోడు వస్తున్నాడు? నేను తప్పిపోయి రాలేదు.. మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చా? అంటూ అఖిల్ చెప్పిన డైలాగులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ డైలాగుల్లో కనిపించిన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక టీజర్ విడుదలపై నాగార్జున కూడా స్పందించారు. తనకు ఈ టీజర్ ఒక సర్‌ప్రైజ్‌లా అనిపించిందని ఆయన పేర్కొన్నారు. టీజర్ మొత్తం ఎంతో హాయిగా, ఆకట్టుకునేలా అనిపించిందని అభిప్రాయపడ్డారు. మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్న ఆయనకు 'లెనిన్' మంచి మైలురాయిగా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.